క్లుప్తంగా

23,24 తేదీల్లో బస్‌పాస్ మేళా

హుజూర్‌నగర్ : కోదాడ ఆర్‌టీసీ డిపో ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఈనెల 23, 24 తేదీల్లో బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు డీఎం శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో వికలాంగులకు 50శాతం రాయితీ బస్ పాసులు, 20రోజుల చార్జికి 30రోజుల ప్రయాణ చేసే మంత్లీ సీజన్ బస్ పాస్‌లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

నడిగూడెం : ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి కేసగాని భద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కరివిరాలలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుందని అర్హతను బట్టి నిరుద్యోగులకు ఉద్యో అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే కిశోర్ మాదిగలకు క్షమాపణ చెప్పాలి'

నడిగూడెం : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మాదిగలకు క్షమాపణ చెప్పాలని మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోష ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజల విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న ఎమ్మెల్యే కిశోర్ ఎమ్మార్పీఎస్‌పై దుర్భాషలాడడం తగదన్నారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

భిక్షమయ్యకు నివాళి

గరిడేపల్లి : గరిడేపల్లి మండలం కితవారిగూడెంలో 40 ఏళ్ల పాటు సర్పంచ్‌గా పని చేసి ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచిన కమ్యూనిస్టు ఉద్యమనేత సుందరి బిక్షమయ్య 07 వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందరంగా ఆ పార్టీ మండల కార్యదర్శి యాకూబ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, బి. శ్రీనివాస్, . బి. వెంకయ్య, సత్యనారాయణ, రాఘవయ్య, శ్రీనివాస్, మట్టయ్య, మాణిక్యచారి పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడికి..

చిలుకూరు : సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు, గీత పనివారాల సంఘం నాయకుడు కొండా పిచ్చయ్య మృతిపై ఆదివారం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహంపై సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య, వెంకటయ్య, రాంబాబు, సుల్తాన్ వెంకటేశ్వర్లు, సత్యం, శ్రీను, రవితో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిరుపయోగ వస్తువులను అందజేయాలి

హుజూర్‌నగర్ : ఎవరి ఇంట్లో అయినా నిరుపయోగంగా ఉన్న వస్తువుల మున్సిపాలిటీ వారికి అందజేయాని కౌన్సిలర్ గుండా ఫణి రాంరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లోని10వ వార్డులో ఆర్ఆర్ఆర్ (రీయూజ్, రెడ్యూస్, రీసైకిల్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ విషయంలో ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాజశేఖర్, రమణ, విజయ, దుర్గ, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యూత్ కమిటీ ఎన్నిక

అనంతగిరి : మండల పరిధిలోని అమీనాబాద్‌లో అంబేద్కర్ యూత్ నూతన కమిటీ అధ్యక్షుడిగా దేవపంగు రవిప్రసాద్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన యూత్ అధ్యక్షుడు రవిప్రసాద్ మాట్లాడారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా దుడ్డెల నరేష్(కిక్కు), ఉపాధ్యక్షుడిగా దాసరి వంశీ, కోశాధికారిగా మీసాల రాజేష్, ప్రచార కార్యదర్శిగా రేపాల రమేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్‌ప్రెసిడెంట్ కృష్ణ, వెంకటేశ్వర్లు, రంజిత్, మీసాల విజయ్, వెంకట్రావ్, సాయి, మనోజ్, నితిన్, నిఖిల్, మధు, సతీష్, నిఖిల్ ,అఖిల్ ఉన్నారు.

ముత్యాలమ్మ పండుగ



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

చిలుకూరు: కొత్త చిలుకూరులో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం ఆదివారం నిర్వహించిన 16 రోజుల ముత్యాలమ్మ పండుగన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సర్కార్ బడులు సరికొత్తగా !

- మన ఊరు – మనబడితో మారుతున్న రూపురేఖలు
- నడిగూడెంలో రూ.97.50లక్షలతో అభివృద్ధి పనులు
- ఇప్పటికే పలు పాఠశాలల్లో పనులు పూర్తి



ఆహ్లాదంగా ఉన్న హరిజనవాడ ప్రాథమిక పాఠశాల



బృందావనపురంలో పూర్తయిన పనులు

నడిగూడెం : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన ఊరు– మన బడి' కార్యక్రమంతో సర్కార్ బడులు కొత్త రూపును సంతరించుకుంటున్నాయి. నడిగూడెం మండలంలో తొలి విడతగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.97.50లక్షల వ్యయంతో మండల కేంద్రంతో పాటు, బృందావనంపురం, సిరిపురం, రత్నవరం, వల్లాపురం తెల్లబెల్లి, గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు పనులు ప్రారంభించింది. ప్రధానంగా పాఠశాలల్లోని తరగతి గదులతో పాటు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మౌలిక వసతులు, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేయనున్నారు.

ముమ్మరంగా సాగుతున్న పనులు

సిరిపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో రూ.7.50 లక్షల వ్యయంతో బాలుర, బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్ల నిర్మాణపు పనులు వేగవంతంగా పూర్తి చేసి, ప్రారంభం కూడా చేశారు. అలాగే నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో రూ.12 లక్షల వ్యయంతో మరుగుదొడ్ల, బృందావనపురం ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల పనులు పూర్తి కావచ్చాయి. రత్నవరం ప్రాథమిక పాఠశాలకు రూ.7.50 లక్షలు, వల్లాపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు రూ.7.50లక్షలు, సిరిపురం ప్రాథమిక పాఠశాలలకు రూ.7.50 లక్షలు, తెల్లబెల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.7.50 లక్షలు, వల్లాపురం ప్రాథమిక పాఠశాలకు రూ.7.50 లక్షలు, సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.15.00 లక్షలు,తెల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.7.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో ఇప్పటికే రత్నవరం, తెల్లబెల్లి, వల్లాపురం , సిరిపురం, గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. వల్లాపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో స్థలం లేకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. అలాగే సిరిపురం ప్రాథమిక పాఠశాలలో వివాదాస్పదం కావడంతో పనులు ప్రారంభం కాలేదు. ఇదే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా తాగు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు.

సౌకర్యాలు బాగున్నాయి



గతంలో ఎన్నడూ లేని విధంగా మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించారు. తరగతి గదుల్లో డెస్క్ బెంచీలు, తాగు నీటి కోసం ప్రత్యేక నల్లాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.

– జిమ్మి ఉపేందర్, 5వ తరగతి

విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది



మన ఊరు–మన బడి కార్యక్రమంతో పాఠశాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గతంలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించేవారు.

– తుమాటి భద్రారెడ్డి, హెచ్‌ఎం బృందావనపురం

బడులు బలోపేతమవుతాయి



గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా పాఠశాలలకు రంగులే వేసి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. దీంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కానున్నది.

– ఎండీ సలీం షరీఫ్, మండల విద్యాధికారి

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

మోతె : ప్రతి ఒక్కరూ దైవ చింతనతో భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మోతె మండల పరిధిలో కరక్కాయలగూడెం లో నిర్వహించిన సువర్ణలక్ష్మి అమ్మవారి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు ఆరె లింగారెడ్డి, నర్సిరెడ్డి, గుండాల వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ యాతాకుల ఉపేందర్, సువర్ణ లక్ష్మి భక్తులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే గుడిసెలు



ప్రభుత్వ భూమిలో వెలిసిన గుడిసెలు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 243, 244 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే గుడిసెలు వెలిశాయి. మున్సిపాలిటీకి చెందిన నిరుపేదలందరూ ముక్కుమ్మడిగా వెళ్లి అర్ధరాత్రి నిరుపేదలు గుడిసెలు వేశారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరుపేద సంఘం ఆధ్వర్యంలో 90 రోజులుగా రిలే దీక్షలను చేపడుతున్నారు. దీక్షలు చేసిన, వినతులు అందించినా అధికారులు, ప్రభుత్వంలో ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆగ్రహించిన పేదలు 200మందికి పైగా నిరుపేదలు బైపాస్ రోడ్డులో ఉన్న ఆరు ఎకరాల ఒక గుంట ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని గుడిసెలు వేశారు. కాగా 2018లో కూడా ఇదే భూమిలో నిరుపేదలు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో గుడిసెలు వేశారు. దీంతో అప్పటి కలెక్టర్, మండల తహసిల్దారు జోక్యం చేసుకొని ఈ భూమి వద్ద భారీగా పోలీస్‌లను మొహరించారు. అయితే అప్పట్లో కొంత మందిపై కేసులు కూడా నమోదు చేశారు. ఈ వివాదం కోర్టులో ఉన్నప్పటికీ ఎటూ తెలకపోవడంతో మరోసారి పేదలు గుడిసెలు వేసుకున్నారు. అయితే ఏడేళ్ల తరువాత కూడా నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం ఆ భూమిని ఆక్రమించుకోవడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ ఆక్రమణపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో అనే దానిపై సర్వత్ర ఉత్కంఠం నెలకొంది.

25న ఉస్తేల వీరారెడ్డి విగ్రహావిష్కరణ



మాట్లాడుతున్న ఉస్తేల సృజన

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మల్లారెడ్డిగూడెంకు చెందిన కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఉస్తెల వీరారెడ్డి విగ్రహాన్ని ఈనెల 25న ఆవిష్కరించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తేల సృజన తెలిపారు. ఆదివారం చింతలపాలెంలో ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. వీరారెడ్డి విగ్రహావిష్కరణ, బహిరంగ సభ కరపత్రాలను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి మేళ్లచెరువు మండలంలో సీపీఐ నిర్మాణం కోసం వీరారెడ్డి అహర్నిశలు శ్రమించారన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర నాయకుడు పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ హాజరవుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, జియాలుద్దీన్, వీరబాబు, పద్మా, జి వెంకటరెడ్డి, బి రామారావు,జి కొండా, మంగయ్య, భిమిశెట్టి సత్యం, సీతమ్మ, లక్ష్మీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న గుగులోతు కృష్ణానాయక్

గరిడేపల్లి : హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేసిన అభివృద్ధితో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, మబండల వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, ఎస్‌కె కైఫ్, మంఠంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బేత శివారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గరిడేపల్లి మండల సోషల్ మీడియా వారియర్స్ మండల సోషల్ మీడియా కన్వీనర్ వట్టె మల్లయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గంలో సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు వారియర్స్ కూడా ఇప్పటి నుంచి సైనికుడిలాగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, ఉపాధ్యక్షులు మంగళపల్లి సతీస్, సంయుక్త కార్యదర్శి తెలపాటి నరేష్‌తో పాటు మండలంలోని అన్నీ గ్రామాల సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం చెల్లించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న డీలర్లు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం గౌరవ వేతనం చెల్లించాలని కోరుతూ రేషన్ డీలర్లు ఆదివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రేషన్ డీలర్ల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే మీ సమస్యలను ప్రభుత్వం దష్టికి తెసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘ నాయకులు రాగం లింగయ్య, మధు, గురువయ్య, నరసింహారావు, కొండల్, జయరాజు, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, డి వెంకటేశ్వర్లు, సైదా, శివారెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

మేళ్లచెరువు : రైతులను అన్ని విధాలుగా ఆదుకోని వారికి పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధర అందించడం ద్వారా రైతుల జీవితాలు మెరుగుపడతాయని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య అన్నారు. ఆయన ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన రైతులు, వ్యవసాయ కార్మికులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తన ఆట, పాట ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రైతులను, ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సాయం ఎకరాకు 50వేలు , పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రామయ్య, సత్యం, వెంకటనారాయణ జగన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయసాధనకు కృషిచేయాలి



కోదాడ : రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పద్మావతి, నాయకులు

కోదాడ: దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన మహా నేత రాజీవ్‌గాంధీ అని ఆయన మరణం దేశానికి తీరని లోటని కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. రాజీవ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతను ప్రోత్సహించడం ద్వార దేశాభివృద్ధి సాధ్యపడుతుందని, టెక్నాలజీ రంగంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని రాజీవ్‌గాంధీ నాడే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, చింతలపాటి శ్రీను, కందుల కోటేశ్వరరావు, ధనమూర్తి, సంపెట రవి, కాంపాటి శ్రీను, బగ్దాద్, బాజాన్, గ్యాస్ శ్రీను, గుడుగుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, కలకోవ గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య యాదవ్, ఐఎన్‌టీయూసీ నాయకులు కాసర్ల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, కలకోవలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు గుండు శ్రీనివాసరావు, గన్న రామయ్య, పనస సైదులు, బెల్లంకొండ కోటయ్య, మండవ లక్ష్మీనారాయణ, పాతకొట్ల భూమయ్య పాల్గొన్నారు.

పాలకవీడు : భారతరత్న, దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. ఆదివారం ఆయన రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ ఉపేందర్, మోతీలాల్, జితేందర్‌రెడ్డి, జార్జి, శ్రీనునాయక్, సత్యం, వెంకయ్య పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండల పరిధిలోని గుడిబండలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీ, పులి రాజారావు, శ్రీనివాసరెడ్డి, జానిమియా, సైదులు, రామకృష్ణారెడ్డి, నాగేషు పాల్గొన్నారు.

గరిడేపల్లి : దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని మండలంలోని కల్మలచెరువులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయసీతారాంరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు యోహాన్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కృష్ణప్రసాద్, ఆదిరెడ్డి, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రేమ్, శ్రీలత, నర్సింహ్మారావు పాల్గొన్నారు.



మునగాలలో..



పాలకవీడు : రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గరిడేపల్లిలో..



మునగాల : కలకోవలో..

పేదల పక్షాన పోరాడిన వ్యక్తి నారాయణరెడ్డి



నేరేడుచర్ల : నారాయణరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన ఉండి పోరాడిన వ్యక్తి దిద్దగుంట్ల నారాయణరెడ్డి అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం అరిబండి భవనంలో సీపీఎం సీనియర్ నేత దిద్దగుంట్ల నారాయణరెడ్డి 10వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ తాలుకాలో కమ్యూనిస్టు బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ పార్టీ కార్యదర్శి కోదమగుండ్ల నగేశ్, నాయకులు రాంమ్మూర్తి, తిరుపతయ్య, మీనయ్య, వరలక్ష్మి, సైదులు, నర్సింహ్మా, తాడోజు శ్రీను, ఏసు, శ్రీను, లచ్చయ్య పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోల్ నవీన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలు ఇళ్లు వేసుకోగా వాటిని సందర్శించి మాట్లాడారు. ఇళ్ల స్థలాల కోసం 90 రోజుల నుంచి దీక్షలు చేపడుతున్నప్పటికీ అధికారుల్లో ఎలాంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుబ్బుగౌడ్, నర్సింహ్మారావు, హుస్సైన్, మట్టపల్లి ఉన్నారు.

మామిడి తోటల పరిశీలన



విభళాపురంలో నేలరాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి జగన్

మోతె: మండలంలోని అన్నారిగూడెం, మామిళ్లగూడెం, రాంపురం, విభళాపురం గ్రామాల్లో శనివారం రాత్రి వీచిన ఈదురుగాలులకు తోటల్లో నేలరాలిన మామిడి కాలయలను ఆదివారం ఉద్యానవన శాఖ సూర్యాపేట ప్రాంతీయ అధికారి జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారుగా 75 ఎకరాల మామిడి తోటలు నష్టపోయినట్లు అంచనా వేశామన్నారు. అనంతరం సేకరించిన నివేదికను జిల్లా ఉద్యానవన శాఖ అధికారులకు అందజేస్తానన్నారు. ఆయన వెంట ఏఈఓలు, రైతులు లక్ష్మయ్య, వెంకన్న, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు

చిలుకూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో ఉద్యమాలు చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు అన్నారు. ఆదివారం చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామంలో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం సీపీఐ కార్యాయలంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా వజ్రపు శ్యామ్, ఉపాధ్యక్షుడిగా రెడపంగు మహేష్, కొండా సైదులు, ప్రధాన కార్యదర్శిగా ముస్కుల శ్రీనివాస్‌రెడ్డి , సహాయ కార్యదర్శిగా రెమిడాల శశి, శ్రావణ్, షేక్ ఫకుర్ లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజు, వెంకటయ్య, జావేద్, అంజిరెడ్డి, కోటయ్య పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం మండల కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న రామకృష్ణ

అనంతగిరి : మండల కేంద్రంలో నిర్వహించి బీసీ విద్యార్థి సంఘ సమావేశంలో మండల కమిటీని ఆదివారం ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చింతల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా వేముల గోపి, ఉపాధ్యక్షులుగా బండి గోపీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు బచ్చురాజ్యం, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాలంపల్లి సుధాకర్ గౌడ్, పల్లపు మణెమ్మ, వెంకటలక్ష్మి, మంగమ్మ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఆనాటి ఉపాధ్యాయులు

మునగాల : మండల కేంద్రంలోని ప్రజ్ఞ హైస్కూల్‌లో 1993–94విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని బరాఖత్‌గూడెంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆనాటి పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు అడిదెల కృష్ణారెడ్డి, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, మిర్యాల మంగయ్య గౌడ్, దాస్, యాకూబ్ అలీ, కమలను పూల మాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోనాల వెంకన్న, వెంకటేశ్వర్లు, మాధవరావు, నాగుల్‌జానీ, అశోక్, విజయలక్ష్మి, నాగమణి, శ్రీలత, రాధిక, పద్మ, లింగారెడ్డి, వెంకటరెడ్డి, గౌని శ్రీనివాసరావు, ఎర్రయ్య పాల్గొన్నారు.